మా ఇంటికి ఐదేళ్ళుగా రాని శేఖర్‌ను చూసి ఆశ్చర్యపోయాను. పలకరింపుగా నవ్వబోయిన నా పెదాలు అసంకల్పితంగా ముడుచుకున్నాయి.



"మిమ్మల్ని ఆశ్చర్యపరుద్దామని వచ్చాను" అన్నాడు కుర్చీ చూపిస్తూ "కూర్చోండి మోహన్ను పిలుస్తాను" అన్నాను.

"మీమీద నాకిప్పుడు కోపం లేదు" నవ్వుతూ అన్నాడు.

"కోపం ఎందుకు?" నేనూ నవ్వుతూనే అడిగాను.


"నా మీద మీకు కోపం వుంది. అందుకని మీరంటే నాకు కోపంగా వుండింది. అయితే ఇప్పుడు లేదు" మా మాటలు విని

ఈవారం కథ

మోహనే వచ్చాడు.

"ఓహ్.. మీరా..." అంటూ సంతోషంతో కౌగలించుకున్నంత పని చేశాడు. శేఖర్ చేయి అందిస్తే షేక్‌హాండ్ ఇచ్చుకున్నారు.

"ఇంట్లోకి రాగానే శేఖర్‌ను బెదరగొడుతున్నావ్. మీరింక రాజీపడరా" అన్నాడు నావైపు




చూసి నవ్వుతూ మోహన్.

"మా మధ్య యుద్ధం జరిగితే కదా రాజీ ప్రసక్తి వచ్చేది" అన్నాను.

# లో...లోపలి పిలుపులు

-ఎస్.జయ



# వైట్ మంకీ

ప్రపంచంలోని అత్యంత అరుదైన గెరిల్లా ఇది. ఏ గెరిల్లా అయినా నల్లగా వుంటుంది. కాని ఇదిమాత్రం తెల్లగా వుంటుంది. ఇది స్పెయిన్ లోని బార్సిలోనా జూలో వుంది.

—డి.పద్మజ

"నేను ఇన్నాళ్లూ అనుకున్నది తప్పయితే" మోహన్

"మా మధ్య ఉన్నవి అభిప్రాయ భేదాలు మాత్రమే" శేఖర్

"భావాలలో మార్పు వచ్చే కొద్దీ వైరుధ్యాలు తగ్గుతాయి. లేకపోతే వైరుధ్యాలు అలాగే మిగిలిపోతాయి" అన్నాను.

"మోహన్‌గారి గతి తార్కిక భౌతికవాదాన్ని మీరు బాగా ప్రచారం చేస్తున్నారే" శేఖర్.

"అది మోహన్ సొంతం కాదు. నేనేం మాట్లాడినా అవి మోహన్ నేర్పిన చిలుక పలుకలు అని మీరనుకుంటున్నన్ని రోజులు మన మధ్య వైరుధ్యాలు ఉంటాయి."

"రాక రాక వచ్చారు శేఖర్ మనింటికి.

చాయ్ ఇవ్వొద్దూ ... మా సంభాషణ మార్చడానికి మోహన్ అన్నాడు.

"అవును మనం కూడా చాయ్ తాగి చాలా సేపయింది" అన్నాను.

"మీరు అరగంటకోసారి చాయ్ తాగుతూ, వచ్చేవాళ్లకు ఇస్తుంటారా. లేక వచ్చిన వారిపేరు చెప్పకుని చాయ్ తాగుతుంటారా?!" అన్నాడు శేఖర్. ముగ్గురం నవ్వుకున్నాం.

"మీరు మాట్లాడుతూ ఉండండి. నేను చాయ్ తెస్తాను" వంటింట్లోకి వెళ్లాడు మోహన్.

"ఇంకా ఏమిటి సంగతులు?" శేఖర్

"ఇంతవరకు నేనేం సంగతులు చెప్పలేదే" అన్నాను వెటకారంగా.

ఏ మాట కామాటే చెప్పకోవాలి. శేఖర్ మాటకారి. ఎవరినైనా ఎలాంటి మాటైనా అని చెల్లించుకోగలను అనుకుంటాడు.

నా మాటలకు సీరియస్ అయ్యాడు. టీపాయ్ మీది దినపత్రికను చేతిలోకి తీసుకున్నాడు. నేనూ మరో పేపర్ చూస్తూ కూర్చున్నాను.

మోహన్ చాయ్ తీసుకొని వచ్చి టీపాయ్ మీద పెట్టాడు.

"ఏమిటి మీరు మాట్లాడుకోవడం లేదు విమలా?!"

"ఆమెకు నామీద కోపం లెండి. నేను చెప్పే విషయాలు విన్నాక ఇక విమలకు నామీద కోపం ఉండదు లెండి" చాల భరోసాగా అన్నాడు శేఖర్.

మాకు ఒకరిమీద ఒకరికి ఎందుకు
కోపమో మీకు చెప్పకపోతే
మీకు నా మీద కోపం రావొచ్చు.

శేఖర్, నేను ఇంటర్ నుంచి డిగ్రీ వరకు ఐదేళ్లు ఒకే కాలేజీలో చదివాం. వ్యాస రచన పోటీల్లో, ఉపన్యాసపోటీల్లో పాల్గొనేవాళ్లం. బాలుర జట్టులో శేఖర్‌కు మొదటి బహుమతులు, బాలికల జట్టులో మొదటి బహుమతులు నాకు వచ్చేవి. కాలేజీలో అందరికీ కలిపి పోటీలు పెడితే "నేనే గెలుస్తాన"నేవాడు శేఖర్. "లేదు, నేనే గెలుస్తాన"ని నేనూ వాదించుకునేవాళ్లం. నేను బిఎస్‌సి, శేఖర్ బి.ఏ. మార్కుల వల్లా కూడా మాలో ఎవరం ఎక్కువో తెలిసే అవకాశం లేకపోయింది. నేను కథలు రాస్తే శేఖర్ కవిత్వం రాస్తాడు. "నాలుగు లైన్లు రాసి పేరు కొట్టేస్తారని" శేఖర్‌ను అంటాను. "ఆడవాళ్లకు పనేముంది కథలు వండుతారు" అనేవాడు మావి ఇరుగు పొరుగు ఇళ్లు కావడంతో పోటీ మరింత పెరిగింది.

నేను హైదరాబాద్‌లో ఎం.ఎస్‌సి.లో చేరితే, శేఖర్ వరంగల్‌లో ఎం.ఏ.లో చేరాడు.

ఎం.ఎస్‌సి.లో ఉండగా నేను, మోహన్ పెళ్లి చేసుకున్నాం. మా పెళ్లికి వచ్చాడు శేఖర్. మోహన్‌కు పరిచయం చేశాను. ఐదేళ్లు ఒకే కాలేజీలో చదువుకున్నామని చెప్పాను. మేము ఏఏ విషయాల్లో పోటీపడేవాళ్లమో చెప్పాను. మోహన్ చాల సంతోషించాడు. "మీరేమనుకోనంటే, మీ పోటీలో విమలే గెలిచింది" అన్నాడు మోహన్.

"ఎలా?!" అన్నాం ఒకేసారి నేను, శేఖర్.

"విమల మీకన్నా ముందే ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఆమె మా పెళ్లికోసం తన పెద్దవాళ్లతో యుద్ధం చేసి గెలిచింది. మీరింకా యుద్ధానికి సిద్ధం కాలేదా?! మీరు కూడా విజయం సాధించాలని కోరుకుంటున్నాను" మోహన్.

"విమలకు ఆవేశం ఎక్కువ అనుకున్నాను. మీరు కూడా అంతేనా? ఇక ఇప్పట్నుంచి మీరిద్దరు కలిసి నా మీద బాణాలు సంధిస్తారా?" శేఖర్.

"తోడు వెదుక్కోండి అంటున్నాను కదా! మీరు తోడు వెదుక్కునేవరకు నేను మీ మీద బాణాలు వేయను. సరేనా? " మోహన్.

ఆ రోజు నుంచి ఈ ఎనిమిదేళ్లలో మోహన్ ఎప్పుడూ శేఖర్ మీద ఒక్క బాణం కూడా వేయలేదు. పైగా నేను చాల సూటి గా మాట్లాడతానని, శేఖర్ రక్షణ బాధ్యత తీసుకుంటూ ఉంటాడు.

అయితే శేఖర్ మోహన్‌ను ఎక్కువ చేస్తూ, నన్ను తగ్గిస్తూ, ఆవిధంగా ప్రతికార బాణాలు వేస్తూ ఉంటాడు—

శేఖర్ వెళ్లాక ... శేఖర్ పట్ల నాలో కల్గిన కోపం తాలూకు ఛాయల్ని నా మనసు నుంచి తుడిచేయడానికి మోహన్ ప్రయత్నించేవాడు.

"స్నేహ వారధుల్ని కాల్చేసుకోకూడదు. జీవితంలో ఎప్పుడో, మనం మళ్లీ ఆ వంతెన మీద నడవాల్సి రావొచ్చు. దాన్ని అలా ఉండనివ్వాలి. అందుకోసం నిన్ను నీవు తక్కువ చేసుకొని దాన్ని రక్షించుకోమని నేను చెప్పను. ఎవరైనా నాకన్నా నిన్ను తక్కువ చేసి చూపినా, నేనలా చూడను కదా, ఒక్కొక్కరి మనస్తత్వం అంతే అనుకొని ఆ మాటల్ని మరిచిపోవాలి" మోహన్ సుదీర్ఘమైన ఉపదేశం చేసేవాడు. మొదట్లో ఈ సంఘటనలను తేలిగ్గానే తీసుకునేదాన్ని కానీ ఏళ్ల తరబడి అవి కొనసాగడం నాకు కష్టం అనిపించింది.

ఒకసారి శేఖర్ వెళ్లాక గీతోపదేశం ప్రారంభించాడు

మోహన్.

"పుట్టుకతో వచ్చిన బుద్ధి ఉపదేశాలకు లొంగదు. నన్ను మార్చాలని శ్రమ పడకు" అని మోహన్‌ను కోప్పడ్డాను.

గడ్డం కింద అరచేయి ఉంచి, ముక్కుమీద చూపుడు వేలు వేసుకొని వింతగా నా వైపు కొన్ని క్షణాలు చూశాడు.

"నిన్ను మార్చాలని నేనెప్పుడూ అనుకోలేదు. నీ కోపాన్ని తగ్గించి నీ మనసును తేలిక పరుద్దామని ప్రయత్నిస్తాను. అతి కోపం నీ ఆరోగ్యానికి హాని చేస్తుంది. స్నేహాలు లేకపోయినా, ఎవరూ మనింటికి రాకపోయినా బాధలేదు. ఒకరికొకరం ఉన్నాం. మనకు మనం ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటే చాలు. మళ్లీ ఇదొక రకం ఉపదేశం అనుకోకు" అన్నాడు.

ఓ రోజు ఉదయాన్నే శేఖర్ శుభలేఖలు పట్టుకొని వచ్చాడు.

"మీ పెళ్లికి నేను ఒక్కడినే వచ్చాను కానీ నా పెళ్లికి మీరిద్దరూ రావాలి" అన్నాడు మోహన్ చేతికి శుభలేఖ ఇస్తూ.

"తప్పకుండా ... ఎప్పుడు? ఎక్కడ? ప్రశ్నలు గుప్పించాడు మోహన్.

"అవన్నీ శుభలేఖలో ఉంటాయి చూడొచ్చుకదా!" అన్నాను.

"చదివి, చర్చించుకుని నిర్ణయం తీసుకోడానికి మనకు చాల టైం పడుతుంది. శేఖర్! మీరు చెప్పండి మేము ఎప్పుడు బయలుదేరి ఎక్కడికి రావాలి" అడిగాడు మోహన్ నా చేతికి శుభలేఖ ఇస్తూ.

"23 ఆదివారం రాత్రి 10 గంటలకు విజయవాడలో పెళ్లి. ఆ రోజు ఉదయం మీరు కృష్ణా ఎక్స్‌ప్రెస్‌కు బయలుదేరి రండి. స్టేషన్‌కు తమ్ముణ్ని పంపుతాను" శేఖర్.

"బాగుంది. అలా చేద్దాం. చూడు ... ఇంత త్వరగా మనం నిర్ణయించుకోలేం." నా వైపు చూసి అన్నాడు మోహన్.

"సరే చూద్దాం" అన్నాను.

"కాలేజీలకు సెలవులే కదా!" శేఖర్

"ఈ ఎండలకు ... అదీ విజయవాడ ప్రయాణం ..." అన్నాను.

"నా పెళ్లికి రావడం విమలకు ఇష్టం లేదు" చిన్నబుచ్చుకున్నాడు.

"లేదులే ... ఇద్దరం వస్తాం" మోహన్

"ఎండలని విమల అంటున్నారు. ఆమెను ఇబ్బంది పెట్టకండి మీరైనా రండి"

"ఇద్దరం వస్తాం" భరోసా ఇచ్చాడు మోహన్.

గెలుపు తనదే అన్నట్టు నా వైపు చూశాడు శేఖర్.

"నా పెళ్లికి ఇద్దరూ వస్తున్నారు" మాట తీసుకుని వెళ్లిపోయాడు.

"శేఖర్ పెళ్లికి వెళదాం. విజయవాడలో నా ఫ్రెండ్స్‌ను చూసి చాల కాలమైంది. వాళ్లను చూడొచ్చని నా ఆశ" మోహన్ శుభలేఖ ఆకారం చూశావా? అని అడిగాను.

"చూశాను. అతని బలహీనతలు అతనివి. వాళ్ల నాన్న చూపిన అమ్మాయి మెడలో తాళి కట్టడానికి ముహూర్తం నిర్ణయించుకున్నాడు. ఆ సమయానికి బంధుమిత్రులు రావాలని ఆహ్వానిస్తున్నాడు. ఎంతైనా పెళ్ళి. జీవితంలో జరిగే ఒకే ఒక వేడుక. స్నేహితులుగా మనం వెళితే సంతోషిస్తాడు" మోహన్.

"చిన్నప్పట్నుంచి వీర విప్లవకారుడిగా ఉపన్యాసాలు ఇచ్చేవాడు. కవిత్వాలు రాస్తున్నాడు" అన్నాను.

"అంతవరకే కొందరుంటారు. వాళ్లను అర్థం చేసుకోవాలి"

"నిన్ను మన దేశం తరఫున చైనాకు రాయబారిగా పంపితే బాగుణ్ణు"

"నా మీద అంత కోపం వద్దు. నీ ఇష్టం నువ్వు పెళ్లికి రావొద్దులే"

"నువ్వు కూడా వెళ్ళొద్దని నా కోరిక"

"శాసనమా?"

"లేదు ... ప్రేమను ప్రేమించమంటున్నాను"

శేఖర్ గురించి మోహన్‌కు మరికొంత తెలియజెప్పాలనిపించింది.

శేఖర్‌లో సౌకర్యాలను, అవకాశాలను వదులుకోలేని బలహీనతలు ఉన్నాయి. మధ్య తరగతి కుటుంబంలో కొడుకుపట్ల తల్లిదండ్రులు చూపే ప్రత్యేకతలు, సౌకర్యాల పట్ల వ్యతిరేకత లేదు. తన ఇద్దరు చెల్లెళ్లను తల్లిదండ్రులు ఎట్లా చూసేవారో, పనులు చెప్పేవారో, అతనూ చెల్లెళ్ళు తనకన్నా తక్కువ అని వ్యవహరించేవాడు. పైగా తనచెల్లెళ్ళలాగా వినయ విధేయతలు, పెద్దల పట్ల భక్తి, సంఘం పట్ల భయం నాలో లేవని, నాకు ఆవేశం ఎక్కువని, కష్టాలు కొని తెచ్చుకుంటానని వీలు దొరికినప్పుడల్లా సలహాలు ఇచ్చేవాడు.

మన ఆలోచనలకు అనుగుణంగా జీవించడంలో కష్టాలు ఉన్నా అందులో ఆనందం ఉంది. మన ఆలోచనలు వేరు, జీవితం వేరని రాజీపడడం నాకు చేత కాదని శేఖర్‌కు చెప్పేదాన్ని.

ఆదర్శాలను కేవలం ముసుగుగా ధరిస్తే, అవి మనల్ని అందరికీ దూరం చేస్తాయి. చివరికి మనం వాస్తవాన్ని చూడలేని అంధులమవుతామని నా అభిప్రాయం ప్రకటించేదాన్ని.

పనిగట్టుకొని కష్టాలు వెదుక్కోవడం నా పద్ధతి కాదు. వెదుక్కుంటూ వచ్చే అవకాశాలను వదులుకోను కూడా అనేవాడు.

**మ**న ఆలోచనలకు అనుగుణంగా జీవించడంలో కష్టాలు వున్నా అందులో ఆనందం వుంది. మన ఆలోచనలు వేరు, జీవితం వేరని రాజీపడడం నాకు చేత కాదు.


The Pioneers of Pilgrim & Picnic Tours in India have their regular tours for all destinations ex-Delhi

**Panicker's Travel** (REGD)

RECOGNISED BY GOVT. OF INDIA DEPARTMENT OF TOURISM

HEAD OFFICE : GURUDWARA ROAD, KAROL BAGH, NEW DELHI-5, PHONE : 5727749, 5723125, 5723395, 5786074, 5785019, RESI. : 5722495, 5737034, CABLE : ARRANGETUR. POST BOX NO. 2616, FAX ; 5753247

BRANCH OFFICE NO. 10, 2ND FLOOR "PRINCE PLAZA" 46, PANTHIAN ROAD, EGMORE, MADRAS-600008, PHONE: 8553010, 8554921

*SPECIAL TOURS*

**BADRINATH KEDARNATH (WITH FOOD)**
Dep. Every Friday 9 PM. Ret. Next Friday 5 AM

**YAMNOTRI-GANGOTRI-KEDARNATH-BADRINATH**
13 Day's tour Dep. Every Second Friday

**AMAR NATH YATRA**
Dep. 19-8-96, Ret. 30-8-96

**SHIMLA-KULLU-MANALI**
Dep. Every Friday 6 PM. Ret. Thursday 8 PM

**SHIMLA-CHANDIGARH-KUFRI**
Dep. Every Thursday 9 PM. Ret Sunday 9 PM.

*Also our regular tours to* AGRA - JAIPUR - HARIDWAR - MUSSOORIE

*FOR ALL BOOKING CONTACT DIRECTLY*

వాదన, వాదన కోసమే అన్నట్టు వాదించేవాడు. చాలసేపు మనతో వాదిస్తాడా, మన గుమ్మం దాటగానే అవి మరిచిపోతాడు. అతనికి దేనిపట్ల సీరియస్‌నెస్ ఉండదు. తను రాసే భావాల పట్ల కూడా అతనికి సీరియస్‌నెస్ ఉండదని చెప్తాను.
మోహన్ ఆలోచనలో పడ్డాడు.
"అభిప్రాయాలు కలవకుండా, స్నేహాల్ని ఎంతో కాలం కొనసాగించలేం. కొన్ని పరిచయాలు జీవితాంతం కాలక్షేపం వద్దే ఆగిపోతాయి. ఇదీ అంతే. అందుకే నువ్వు రెండు రోజులు సెలవులు పెట్టి ఈ మండే ఎండల్లో విజయవాడకు వెళ్లడం ... నువ్వంత కష్టపడడం నాకు ఇష్టం లేదు" అన్నాను.

* * *

ఏడాది తరువాత ఒక రోజు సినిమా హాల్లో కలిశాం.
"సుశీల" అంటూ తన భార్యను పరిచయం చేశాడు శేఖర్.
సన్నగా, నాజుగ్గా ఉంది. చామనఛాయ. కోల ముఖం, పొడవాటి జడ, జడలో మల్లెలు, కనకాంబరాలు, దవనం కలిపి కట్టిన మాల. ఎర్రజరీ బార్డరున్న ముదురు నీలం రంగు పట్టు చీర కట్టుకొంది. పేరంటానికి ముస్తాబయినట్లు ఉంది. సినిమాలకు తప్ప ఇంట్లోంచి బయటకు రాదనిపించింది, ఆమె ముస్తాబు చూసి. నెలల బాబు చేతుల్లో ఉన్నాడు. కుడి భుజానికి పిల్లాడి వస్తువులున్న బ్యాగ్ తగిలించుకొని ఉంది.
శేఖర్ సన్నగా, వల్లగా ఉండి కాలేజీ స్టూడెంట్‌లా ఉండేవాడు. ఇప్పుడు లావయ్యాడు. రంగు వచ్చాడు. ఖరీదైన డ్రెస్, ఖరీదైన రిస్ట్ వాచ్, కుడి చేతి వేలుకి ఆకుపచ్చ రాయి పొదిగిన ఉంగరం. పెళ్లి ద్వారా లభించిన సౌకర్యాలు, అవకాశాలతో సంతోషంగా జీవిస్తున్నాడని శేఖర్‌ను చూడగానే ఎవరికైనా అభిప్రాయం కలుగుతుంది.
నలుగురికీ కూల్ డ్రింక్స్ తీసుకురావడానికి పక్కకి వెళ్లాడు మోహన్.
"మోహన్ గారిని కూడా నా పెళ్లికి రాకుండా చేశారు కదా! మీమీద కోపం వచ్చింది. ఏడాది పాటు మీతో మాట్లాడకూడదనుకున్నాను. మోహన్ గారిని రెండుసార్లు కాలేజీకి వెళ్లి కలిశాను" అన్నాడు.
"ఏడాది అవుతోందా మనం కలవకా?" ఆశ్చర్యం ప్రకటించాను. కూల్ డ్రింక్స్, శేఖర్‌వాళ్లు ఎక్కడ ఉంటున్నది మోహన్ అడిగాడు.
వరంగల్‌లో ఉంటున్నట్టు, మూడు రోజుల క్రితం బంధువుల ఇంటికి వచ్చినట్టు చెప్పాడు శేఖర్.
"మూడు రోజులుగా సిటీలో ఉంటూ మా ఇంటికి రాలేదు? రండి" ఆహ్వానించాడు మోహన్.
"విమల పిలవలేదు కదా!" శేఖర్




"నేనూ విమలా ఒకటి కాదా!"
"ఈ మారు వచ్చినప్పుడు తప్పక వస్తాం. రేపే ఊరు వెళ్తున్నాం" శేఖర్.
తన కోపాన్ని నేను లెక్క చేయలేదని శేఖర్ గుర్తించాడు. ఈ ఐదేళ్లుగా మేం కలవలేదు.

* * *

ఛా ... విమలకు మీరంటే ఎప్పుడూ కోపం లేదు. మీ మధ్య స్నేహం కన్నా పోటీనే ఎక్కువ, ఒప్పుకుంటాను. ఆ పోటీ వల్లే మీరు స్నేహితులు అయ్యారు. స్నేహం ఉంటేనే కదా ఒకరి కోసం ఒకరు వచ్చేది"
మోహన్ మాటలు వాలోమా పని చేశాయి. శేఖర్ వచ్చినందుకు మనస్ఫూర్తిగా సంతోషించాను.
"ఏమిటి సంగతులు" అడిగాడు మోహన్.
ఆశ్చర్యంగా చూశాడు శేఖర్.
"మీరు కలసిన వెంటనే అడిగే మాటే కదా! మీరడిగే మాటను నేను అడిగాను" ముగ్గురం హాయిగా నవ్వుకున్నాం.
"నా అలవాటు మీకెంత బాగా గుర్తు?! మీరు స్నేహాలకు చాల విలువ ఇస్తారు. అందరూ మీలా ఉంటే ఎంత బాగుణ్ణు" శేఖర్ నన్ను ఉద్దేశించే ఆ మాట అన్నాడు.
అతను నా వైపు చూస్తూ అన్న మాటలో ఆ భావం అర్థమవుతూనే ఉంది.
చచ్చినా ఈ మనిషిలో మార్పు రాదు అనుకున్నాను.
"మిమ్మల్ని జీవన సహచరునిగా ఎంచుకొని విమల గెలిచింది. మనస్ఫూర్తిగా ఒప్పుకుంటున్నాను. ఈ విషయంలో నేను ఓడిపోయాను.
" ................"
విమలకు ఆవేశం ఎక్కువ. పెళ్లి విషయంలో తల్లి దండ్రుల్ని ఎదిరించాల్సింది కాదేమో అనుకున్నాను. ఆవేశ పరురాలైన విమల నెమ్మదస్తులైన మీరు చాల ప్రేమగా ఉంటారు. ఇది మీకెలా సాధ్యం.
శేఖర్–
ఇతరులలోని మంచి గురించి మాట్లాడే స్వభావం కాదు శేఖర్‌ది. అలాంటిది పొగడ్తలకు లంకించుకునే సరికి అతని వైపు ఆయోమయంగా చూశాను. అభిరుచులు, అభిప్రాయాలు ఒకటైన ప్పుడు, స్వభావాలు వేరైనా ... ఒకరి నొకరం అర్థం చేసుకోవడం సులభం. విమలకు ఆవేశం, నేను నెమ్మది అంటారు. నిజమే, ఆమె ఏ విషయానికైనా వెంటనే స్పందిస్తుంది. నేను ఆ విషయాన్ని ఆలస్యంగా గుర్తిస్తాను. ఒకటి తప్ప ఒకటి ఒప్ప అని తేల్చలేం. ఎవరి వ్యక్తిత్వాలను వాళ్లం కాపాడుకుంటాం. అదే సమయంలో ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరం గౌరవించుకుంటాం" మోహన్.
" మీ మాటలు చాల ఆసక్తిగా ఉన్నాయి. కాని నా అనుభవంలో, మీరు చెప్పినంత సులభం కాదు వ్యక్తిత్వాన్ని కాపాడుకోవడం" శేఖర్.
ఎవరి అనుభవం వారిది. దానిపై చర్చించలేం. నేనూ, మోహన్‌ఏమీ మాట్లాడలేదు.
"ముందుగా మీకో విషయం చెప్పాల్సింది. నాకు వరంగల్ నుంచి హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ అయింది" శేఖర్
"ఇంకేం మనం తరచు కలుస్తూ ఉండవచ్చు. విమల ద్వారా ఇంతవరకూ రచయితల తోనే స్నేహాలు. కథలు, నవలలే చదివాను. మీ ద్వారా కవులూ పరిచయం అవుతారు. కవిత్వం చదువుకోవచ్చు. నాలాంటి మంచి సీరియస్ శ్రోతలు మీకు ఉండాలి" మోహన్.
"ఇప్పుడు నేనూ విమల దారిలోనే నడుస్తున్నాను. కవిత్వం పక్కన పెట్టి కథలు ఎక్కువగా చదువుతున్నాను. జీవితంలోని అన్ని పార్శ్వాలను, లోతులను స్పృశించేవి కథలే. ఈ కథలు... మనసుల్ని ఎంతగా అతలాకుతలం చేస్తాయో అనుభవిస్తున్నాను. చలం నన్నీ మధ్య క్షణం వీడక వెంటాడుతున్నాడు. మనలో లోపలి పిలుపుల్ని స్వీకరించడానికి మనకు ఆయన గొప్ప ప్రేరణ ఇస్తాడు"
మా ముందు కూర్చుని మాట్లాడుతున్నది శేఖరేనా అన్న అనుమానంతో నేనూ మోహన్ ముఖాముఖాలు చూసుకున్నాం. శేఖర్ మాటల భావమేమిటా అని ఆలోచనలో పడ్డాను.
కాసేపు ఎవరం మాట్లాడలేదు.
"ఇల్లు ఎక్కడ తీసుకోవాలనుకుంటున్నారు. పిల్లలకు స్కూళ్ళు కూడా చూసుకోవల్సి వుంటుంది కదూ?!" మోహన్ అడిగాడు.
"పిల్లలు సుశీలతోనే ఉంటారు. విడాకుల కోసం అప్లై చేశాను. రాధ అని నా కొలీగ్, ఇద్దరం కలిసి ఉంటున్నాం. ఈ మధ్యనే హైదరాబాద్‌కు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నాం"
"ప్రేమ పెళ్ళిళ్లు విఫలమవుతాయని పెద్దలు భయపడతారు. సాంప్రదాయం పెళ్లిళ్ళు విఫలమవుతాయని ఇప్పుడిప్పుడే తెలిసి వస్తోంది" మోహన్
"మీరన్నది నిజమే. మన అభిరుచులకు, అభిప్రాయాలకు పూర్తి వ్యతిరేకం ఆమె. పిల్లల్ని సరిగా చూసుకోదు. పిచ్చిగా కొడుతుంది. ఎత్తి పొడువులు

లేకుండా ఒక్క మాటా మాట్లాడలేదు. అవునంటే కాదంటుంది. కాదంటే అవునంటుంది. ఆమెకు హిస్టీరియానేమోనని నాకు మొదట్నుంటి అనుమానంగా వుండేది. ఆమెకు పిచ్చి అని తేల్చుకున్నాక, విడాకుల కోసం అప్లై చేశాను"

'ఆమెకు పిచ్చి అంటున్నారు. మరి పిల్లల్ని ఎలా పెంచుతుందని ఆమె దగ్గరే వుంచారు. ఆమెను మంచి డాక్టర్‌కు చూపించారా?" మోహన్ అడిగాడు.

మోహన్ మాటలకు ఏదో చెప్పాలని చూశాడు శేఖర్. అతను మోహన్ నుంచి ఊహించని ప్రశ్నలు రావడంతో అతని దగ్గర జవాబులు సిద్ధంగా లేవనిపించింది.

ఎప్పుడూ అతని మాటలకు, చేతలకు మధ్య దూరం ఎందుకుంటుందని ఆలోచించాను. మనుషుల బలహీనతల్ని చూసీ చూడనట్లు వుండే మనస్తత్వం కాదు నాది అయినా ఇతరుల స్వంత విషయాలు నాకెందుకులే అని చాలాసార్లు అనుకుని ముభావంగా వుండేదాన్ని. కాని ఈసారి అలా ఉండలేకపోయాను.

"ప్రేమించి పెళ్లి చేసుకోవడానికి ఆ రోజు తల్లిదండ్రుల్ని ఎదిరించలేకపోయారు. ఇప్పుడు ఒక నిస్సహాయురాలిని వదిలించుకోవడం సులభమనుకున్నారు. ఇందుకోసం చలాన్ని అడ్డుపెట్టుకుంటున్నారు. మహారచయితను చల్లని సాయంకాలం, మంచి విషయాలకు గుర్తు చేసుకుందాం" అన్నాను.

"తెలియక చేసిన తప్పుకు ఎల్లకాలం బాధపడాలా? ఏదో ఒక చోట ముగించాలనుకున్నాను. మీరు అర్థం చేసుకుంటారనుకున్నాను" శేఖర్

"తల్లిదండ్రులు మెచ్చి చేస్తున్న సంప్రదాయం పెళ్లని తెలుసు. పదో తరగతి వరకే చదువుకున్న సుశీల ఆలోచనలు ఏ స్థాయిలో వుంటాయో ఊహించలేదా? మీ భావాల్ని దాచుకొని, సాంప్రదాయం పెళ్లి చేసుకొని సుశీలను మోసం చేసింది మీరు. సాంప్రదాయక భర్తను మీలో చూడాలనుకోవడం సుశీల తప్పెలా అవుతుంది? మీరు పెళ్లికి ముందే సరైన నిర్ణయం తీసుకోకపోవడం మీ తప్పు. ఇప్పుడు మీరు తీసుకున్న నిర్ణయం మూడు జీవితాలకు ముగింపు అని మీకు తెలియదా?"

"....."

"పిచ్చిదని, పిచ్చిదాని పిల్లలని ముద్రవేసి కుళ్లి కంపు కొడుతున్న సంఘంలో వదిలేశారే... చెత్త కుప్పల్లో వదిలిపెడుతున్న పసిపిల్లలకు, వీళ్లకు తేడా లేదు. ధైర్యంగా నిర్ణయాలు తీసుకోలేని అసమర్థులని మీరంటే ఇన్నాళ్ళు జాలిపడేదాన్ని. మీ స్వార్థం కోసం ఏమైనా చేయగలరని తెలిసి అసహ్యం కలుగుతోంది" అన్నాను. ఒక్క క్షణం కూడా శేఖర్ ఎదురుగా కూర్చోలేకపోయాను. లేచి బెడ్‌రూంలోకి నడిచాను.

ప్రేమించి పెళ్లి చేసుకోవడానికి ఆరోజు తల్లిదండ్రుల్ని ఎదిరించలేకపోయారు. ఇప్పుడు ఒక నిస్సహాయురాలిని వదిలించుకోవడం సులభమనుకున్నారు. ఇందుకోసం మహారచయిత చలాన్ని అడ్డుపెట్టుకుంటున్నారు.


అన్ని రంగాలలో దిన దినాభివృద్ధి చెందుతున్న

# విశాఖపట్టణం

పరిసర ప్రాంతాలలో

## ఆగ్రో లాండ్ యూనిట్స్

**1. సీజనల్ క్రాప్ లేండ్ యూనిట్ - SCLU**

| | |
|---|---|
| ¼ ఎకరా రూ.35,000/- | ½ ఎకరా రూ.65,000/- |

మీ పెట్టుబడికి భూమి రిజిస్ట్రేషన్ చేసి అభివృద్ధి చేయబడును

**రాబడి** : 15% పన్నులేని వార్షికాదాయం పెట్టుబడి రోజునుంచి

**2. టైలర్ మేడ్ లాండ్ యూనిట్ - TMLU**

| | |
|---|---|
| ¼ ఎకరా రూ.40,000/- | ½ ఎకరా రూ.75,000/- |

కొబ్బరి, మామిడి, జీడి, జామ, సపోటా, చింత, టేకు మొదలగు వాటిలో మీరు కోరిన మొక్కలు వేయబడును. మీ పెట్టుబడికి భూమి రిజిస్ట్రేషను, అభివృద్ధి చేసి, చెట్లు నాటి 5సం. ఉచితంగా పెంచబడును.

**రాబడి** : పంట దిగుబడి సమయం నుంచి పన్నులేని ఆదాయం.

**3. ఎకాషియా మాంజియం లేండ్ యూనిట్ - AMLU**

| భూమి | పెట్టుబడి | చెట్లు | 10 సం. తరువాత ఆశించిన రాబడి |
|---|---|---|---|
| ¼ Acre | 40,000 | 50 | 10 లక్షలు |
| ½ Acre | 75,000 | 100 | 20 లక్షలు |

మీ పెట్టుబడికి భూమి రిజిస్ట్రేషను చేసి చెట్లునాటి 10 సం. ఉచితంగా పెంచబడును.

**HIGHLIGHTS**

- మీ పెట్టుబడికి భూమి రిజిస్ట్రేషను చేయబడును.
- విశాఖ పరిసరాలలో దిన దిన అభివృద్ధితో రేటు పెరుగుదల.
- 100% పన్నులేని వ్యవసాయ రాబడులు.
- సొమ్ము అవసరమైనపుడు అభివృద్ధిచెందిన ధరలతో అమ్మేఅవకాశము మరియు బదిలీ సౌకర్యము.
- అన్ని ప్లాట్లుకు 30' రోడ్డు సౌకర్యము

SYMBOL OF TRUST & GROWTH

**Srichakra Agrofarms & Finvest (P) ltd.**

H.O.: II floor, Ratnaveni Complex, Dwarakanagar First Lane, VISAKHAPATNAM-530 016, A.P., India. Ph: 595249, 556703

Associate of SRICHAKRA FINANCIAL SERVICES

Kadambari, VIZAG. PH.: 543170